క్లుప్తంగా

23వ వార్డు కౌన్సిలర్ సస్పెన్షన్

రేపల్లె రూరల్: పట్టణంలోని 23వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్‌గా విధులు నిర్వహిస్తున్న తులసీ దుర్గాప్రసాద్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పార్టీ నుంచి ఆయనను సస్పెన్షన్ చేసినట్లు వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

ఓటుతోనే దేశ భవిత



బాపట్ల: దేశ భవిష్యత్తును నిర్దేశించే ఓటు హక్కును యువత సద్వినియోగం చేసుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని స్వీప్ నోడల్ అధికారి వై.పిచ్చిరెడ్డి పేర్కొన్నారు. స్వీప్, ఎన్నికల నిఘా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఓటర్ల చైతన్య సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి వై.పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకుంటేనే మనం అస్తిత్వంలో ఉన్నట్లు నిరూపితం అవుతుందన్నారు. ఓటింగ్ శాతం పెరిగినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢ విల్లుతుందని పేర్కొన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సమర్థులైన వారిని ఎన్నుకొని సుపరిపాలన సాధించుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు కళాశాల ఏడీ ఆచార్య ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నిఘా వేదిక కన్వీనర్ డాక్టర్ పీసీ సాయిబాబు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ సీహెచ్‌వీవీ సత్యనారాయణ, స్వీప్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

రేపల్లెరూరల్: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రియల్ 27న జరగనున్న పాలిసెట్ పరీక్షలకు సంబంధించి శిక్షణ తరగతులు జరుగుతున్నాయన్నారు. శిక్షణా తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత మెటీరియల్ అందించబడుతుందన్నారు. పూర్తి వివరాలకు విద్యార్థులు కళాశాలలోని హెల్ప్‌లైన్ సెంటరులో సంప్రదించాలన్నారు.


సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేయండి

భట్టిప్రోలు: గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేయాలని సీపీఎం మండల కమిటీ సభ్యులు సోమవారం ఎంపీడీవో జేబీవీ మల్లికార్జునరావుకు వినతి పత్రం అందజేశారు. వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు సచివాలయాలకు రాలేరు కాబట్టి అటువంటి వారికైనా ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేయాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్యక్షులు పి.మనోజ్‌కుమార్ ఉన్నారు.

అనంత షిర్డీ సాయిబాబా వార్షికోత్సవం

నిజాంపట్నం: మండలంలోని అడవులదీవిలో వేంచేసి యున్న శ్రీ అనంత షిర్డీ సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవ, నగర సంకీర్తన, కాగడ హారతి, విఘ్నేశ్వర పూజ, పుణ్యహవచనం, అఖండ దీపారాధన, బాబాకి 11 రకాల ద్రవ్యాలతో అభిషేకం, అష్టోత్తర శతనామ పూజలతో పాటు భజనా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు కేసన శంకరరావును సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం వినియోగంపై శిక్షణ



పొన్నూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీ కుమారి ఆదేశాల మేరకు పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని సెక్టార్, రూట్ అధికారులకు ఈవీఎం వినియోగంపై మాస్టర్ ట్రైనర్లతో సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సమయంలో ఈవీఎంలు మరమ్మతులకు గురైతే.. ఎలా వ్యవహరించాలనే అనే అంశాలపై శిక్షణనిచ్చారు. 12 బూత్‌లకు ఒక రూట్ అధికారి ఉండనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నారాయణ సింగ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన వరికూటి ఎన్నికల ప్రచారం

- బైకు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు
- ఆత్మీయ పలకరింపులు, అభిమానుల నినాదాల మధ్య నెలకొన్న సందడి
- ప్రచారంలో అశోక్‌బాబు కుటుంబ సభ్యులు



వెల్లటూరు వద్ద బైక్ ర్యాలీలో భాగంగా బైకు నడుపుతూ ముందుకు సాగుతున్న అశోక్‌బాబు

భట్టిప్రోలు: వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు సోమవారం ప్రారంభించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా తొలుత అమృతలూరు మండలం కూచిపూడి నుంచి వేమూరు మండలం చావలి మీదుగా భట్టిప్రోలు చేరుకుంది. ఈ సందర్భంగా అద్దేపల్లి మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో అశోక్‌బాబు పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలు, గురువులు ఆయనను ఆశీర్వదించారు. ఈ ప్రార్థనలలో గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మోర్ల సత్యన్నారాయణ(బాబు), మహ్మద్ జానీ, రఫీ, ఎంఎ రహమాన్, దారా చెన్నయ్య, లాల్‌జాన్ బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమృతలూరు, వేమూరు మండలాల నుంచి బైక్‌లపై ర్యాలీగా వచ్చిన వారు భట్టిప్రోలు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కలుపుకుని జై జగన్, జైజై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ రైల్వే గేట్ మీదుగా దోనేపూడి, కొల్లూరు మీదుగా చిలుమూరు దేవాలయానికి చేరుకుంది అక్కడ బౌడ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్, అమ్మ హాస్పిటల్ అధినేత డాక్టర్ వరికూటి అమృతపాణిలతో కలసి అశోక్‌బాబు సతీ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచారంలో అడుగడుగునా కనపడిన



గీత కార్మికుడితో ముచ్చటిస్తున్న అశోక్‌బాబు

వారిని చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా పలకరించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

ప్రచారంలో పాల్గొన్న వరికూటి కుటుంబ సభ్యులు

ఎన్నికల ప్రచారంలో వరికూటి అశోక్‌బాబు సతీమణి లక్ష్మి, కుమారులు గౌతమ్, శ్రీ తేజస్‌లు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను



అద్దేపల్లి మసీదులో ప్రార్థన నిర్వహిస్తున్న అశోక్‌బాబు

వారు వివరించారు. జగన్ మరలా ముఖ్యమంత్రి ఐతేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వివరించారు. మనమంతా జగనన్నకు అండగా ఉండి ఆయనను ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. బాపట్ల పార్లమెంట్ స్థానానికి నందిగం సురేష్, వేమూరు నియోజకవర్గానికి అశోక్‌బాబును ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని అన్నారు. మహిళలు హారతులు ఇచ్చి విజయ తిలకం దిద్దారు.

తొలి నుంచి బాబు అండ్ కో వ్యతిరేకమే..

- బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి
- పేదోడి పక్షంలో ఉన్న జగనన్నకు పెత్తందారులకు మధ్య పోటీ
- వ్యవసాయం దండగా అన్న బాబుకు రైతులు గురించి మాట్లాడే హక్కులేదు
- రూ.13కోట్లు సీనరేజీ చెల్లించిన ఘనత బాపట్లకే దక్కింది
- అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు
- బాపట్ల గడ్డపై మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండానే రెపరెపలు

బాపట్ల: ప్రజలకు దగ్గరగా ఉండి...సేవే ప్రధాన అజెండాగా కొనసాగుతున్న వలంటీర్లపై చంద్రబాబునాయుడుతో పాటు ఆయన టీం మొదటి నుంచి వ్యతిరేకంగానే ఉందని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ధ్వజమెత్తారు. కరోనా కష్టకాలంలో వలంటీర్ల చొరవ, సేవలు ఎప్పటికీ మరిచిపోలేవని తెలిపారు. బాపట్లలోని కోన చాంబర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడారు. చంద్రబాబునాయుడు పరిపాలనలో జన్మభూమి కమిటీలను పెట్టి దొడ్డిదారిలో సంక్షేమ పథకాల్ని కొందరికే కట్టబెట్టారని కోన దుయ్యబట్టారు. పేదోడి పక్షంలో ఉన్న జగనన్న ఇవేమి చూడకుండా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు నేరుగా గడపకే చేర్చేందుకు వలంటీర్ల పాత్ర కీలకంగా ఉందన్నారు. పేదోడికీ, పెత్తందారులకు మధ్య జరుగుతున్న పోరులో జగనన్నకే అంతిమ విజయం చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయం అంటే దండగా అన్న చంద్రబాబునాయుడు నేడు దాన్ని గురించి మాట్లాడే హక్కు లేదని విమర్శించారు. రైతుభరోసా కేంద్రాలతో రైతులకు నేరుగా సేవలు అందుతున్నాయన్నారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించటంతో పాటు రైతు స్థిరీకరణ నిధిని



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

కూడా ఏర్పాటు చేసిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కిందని పేర్కొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట

ఇసుక అక్రమ తవ్వకాలను నిలుపుదల చేసి ప్రభుత్వానికి రూ.13కోట్లు సీనరేజీ చెల్లించే విధంగా చేశామని ఎమ్మెల్యే కోన రఘుపతి సూచించారు. భావన్నారాయణస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసి చూపించామని చెప్పారు.బాపట్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడుతో పాటు వారి టీం విమర్శలు చేస్తోందని కోన రఘుపతి ఖండించారు. ఒక శాతం ఓటు బ్యాంక్ ఉన్న బీజేపీతో పొత్తుపెట్టుకున్నారంటే టీడీపీ తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకేనని విమర్శించారు. బాపట్ల గడ్డపై మళ్లీ వైఎస్సార్ సీపీనే జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కనీసం టీడీపీ సభ్యత్వం కూడాలేని బీజేపీ అభ్యర్థిని వరంగల్ నుంచి తీసుకువచ్చి బాపట్లలో టీడీపీ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడం చూస్తుంటే వారికి నాయకుల కొరత బాగా ఉందని ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడుకి వయస్సురీత్యా మతిస్థిమితం సరిగాలేదని, ఎప్పుడు ఎలా మాట్లాడుతారో అర్థం కాక ప్రజలు కూడా నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, కోకి రాఘవరెడ్డి, ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, జోగి రాజా, నర్రావుల వెంకట్రావు, నర్రా వెంకట్రావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

‘సేవలకు ఓర్వలేక మాపై ఫిర్యాదులు’

- చంద్రబాబు కూటమి కుటిల రాజకీయాలపై వలంటీర్ల మండిపాటు
- స్వచ్ఛందంగా మూకుమ్మడి రాజీనామాలతో నిరసన



ముత్తుపల్లి సచివాలయ పరిధిలో రాజీనామాలు చేసిన వలంటీర్లు

రేపల్లె రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వలంటీరు వ్యవస్థ ద్వారా నాటి నుంచి నేటి వరకు వలంటీర్లు సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేర్చి లబ్దిదారుల మన్ననలు పొందారు. వలంటీరు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువవ్వటంతో తమ పార్టీ మనుగడకు కష్టమని భావించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు పదేపదే విమర్శలు చేయటంతో పాటు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కోడ్ అమల్లో ఉన్నంత కాలం వలంటీర్లు సేవలకు దూరంగా ఉండాలంటూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయటంతో వారంతా ఆవేదన వ్యక్తం చేస్తూ స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. ప్రతి నెల తొలి రోజు కోడికూయక ముందే చిరునవ్వులతో అవ్వా, తాతలకు పింఛన్ నగదు అందించి నిస్వార్థంగా సేవలు అందించే తమపై పచ్చ బ్యాచ్‌తో పాటు ఎల్లో మీడియా విషం కక్కటం పాశవికమైన చర్యని వలంటీర్లు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. తమ సేవలకు దూరం చేసి అవ్వా తాతలను ఇబ్బందులకు గురి చేస్తున్న చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వలంటీర్లు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రేపల్లె నియోజకవర్గంలోని పలు సచివాలయాల పరిధిలో వలంటీర్లు మూకుమ్మడిగా స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామాలు చేశారు. ఈ నేపథ్యంలో రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నం మండల పరిధిలోని ముత్తుపల్లి సచివాలయ పరిధిలో 8 మంది, దిండి సచివాలయ పరిధిలో 10 మంది, రేపల్లె మండలం పిరాట్లంక సచివాలయం పరిధిలో 15 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు.

అవ్వా తాతల ఉసురు తగలక మానదు



ప్రతి నెల 1వ తేదీన పింఛన్ నగదు ఇంటికి వచ్చి అందించటం ఎంతో బాగుండేది. ప్రతి నెల కోడి కూయక ముందే వలంటీర్లు ఇంటికి వచ్చి చిరునవ్వుతో పింఛన్‌లు అందించేవారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ విధానంతో మాలాంటి ఎంతో మందికి ఉపశమనం కలిగింది. రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు ఇంతటి దుర్మార్గానికి ఒడిగట్టటం బాధాకరం. మాలాంటి వృద్ధుల శాపం చంద్రబాబుకు తగలకపోదు.

–శీలం కోటయ్య, 5వ వార్డు, రేపల్లె

ఎన్నికల కమిషన్ పునరాలోచించాలి



ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రవేశ పెట్టిన వలంటీరు దళం ఎంతగానో సేవలందించింది. సర్టిఫికెట్‌ల నుంచి సంక్షేమ పథకాలు, పింఛన్ నగదు వంటి అనేక కార్యక్రమాలు అవినీతికి తావులేకుండా వలంటీర్లు అందించారు. కోవిడ్ కష్టకాలంలో సైతం పథకాలు అందించటంతో పాటు ప్రాణాలకు తెగించి సేవలు అందించిన వలంటీర్లపై చంద్రబాబు విషం కక్కటం ఆయన కర్కశత్వానికి నిదర్శనం. ఎన్నికల కమిషన్ తన నిర్ణయాన్ని పునః పరిశీలించాలి.

– నూర్జహాన్, 24వ వార్డు, రేపల్లె

జవహర్ నవోదయకు విద్యార్థులు ఎంపిక

చెరుకుపల్లి: జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశాలకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో మండలంలోని కామినేనివారిపాలెం గ్రామానికి చెందిన ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి పులి లాజర్ సోమవారం తెలిపారు. మద్దిరాలలోని నవోదయ విద్యాలయానికి కామినేని భాను, వెంకట సాయి, పరిశా గీతిక, అక్కల దినేష్‌రెడ్డిలు అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు కేకేఆర్ బాపూజీ, ఎస్‌కే షంషుద్దీన్, పి.సాంబశివరెడ్డిలను సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు, తల్లిదండ్రులు అభినందించారు.

వరహాపురం(వేమూరు): జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశ పరీక్షలో వరహాపురం గ్రామ మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన యల్లమాటి అఖిల అర్హత సాధించింది. మండల విద్యా శాఖాధికారులు వెంకటేశ్వర్లు, రోజ్‌ల్యాండ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమూరి సుందరరావు తల్లిదండ్రులను అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

కొల్లూరు : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని కొల్లూరు పోలీసులు సీజ్ చేసిన ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని పెసర్లంక కృష్ణానది నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో ఎస్ఐ రవీంద్రరెడ్డి తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. పెసర్లంక నుంచి ఇసుక నింపుకుని వస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు అడ్డగించి కొల్లూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక తరలింపుపై కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ రవీంద్రరెడ్డి తెలిపారు.

హిజ్రాపై ఆయుధంతో దాడి

కొల్లూరు : దుకాణాల వెంబడి నగదు వసూళ్లు చేసుకుంటూ జీవనం సాగించే ఓ హిజ్రాపై ఓ దుండగుడు పదునైన ఆయుధంతో దాడి చేసిన ఘటన కొల్లూరులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు అమృతలూరు మండలం గూడవల్లి ప్రాంతానికి చెందిన శ్రీలేఖ అనే హిజ్రా కొల్లూరు ప్రాంతంలో దుకాణాల వెంబడి తోటి హిజ్రాలతో కలసి నగదు వసూళ్లు చేసుకొని జీవనం సాగిస్తుంది. స్థానికంగా శివాలయం సమీపంలో ఉన్న బాదంపాలు బండి వద్ద ఆమె ఉన్న సమయంలో మద్యం సేవించి ఉన్న ఓ వ్యక్తి వచ్చి ఆమెను వెనుక నుంచి పట్టుకుని అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె అతని చెంపపై కొట్టింది. దీనితో ఆ దుండగుడు తన వద్దనున్న కోడికత్తి వంటి పదునైన ఆయుధంతో హిజ్రా గొంతుపై దాడి చేయడంతో మెడపై తీవ్ర గాయమైంది. స్థానికులు హుటాహుటిన కొల్లూరు పీహెచ్‌సీకి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో హిజ్రాను కొల్లూ రు పోలీసులు విచారించి వివరాలు సేకరించారు. వైద్యశా ల నుంచి రానున్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు కొల్లూరు పోలీసులు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి చూసి ఓటేయండి



నందిరాజుతోటలో ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే కోన రఘుపతి

- ఎమ్మెల్యే కోన రఘుపతి
- నందిరాజుతోటలో ఎన్నికల ప్రచారం

బాపట్ల: సంక్షేమం, అభివృద్ధిని చూసి తమను ఆదరించాలని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి సూచించారు. బాపట్ల మండలంలో నందిరాజుతోటలో సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రచార కార్యక్రమం చేపట్టారు. నందిరాజుతోట గ్రామంలో వైఎస్సార్



కోన రఘుపతికి తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్న గ్రామ మహిళలు

సీపీ చేపట్టిన అభివృద్ధిపై విశ్లేషించారు. బాపట్లకు కూతవేటు దూరంలో ఉన్న నందిరాజుతోటలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించటం జరిగిందన్నారు. అభివృద్ధి చూసి ఆదరించాలని కోరారు. ఆయనతో పాటు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, నాయకులు మోర్ల సముద్రాలగౌడ్, పీటాబాబు, పీటా వేణుగోపాల్, నర్రావుల వెంకట్రావు, కొక్కిలిగడ్డ చెంచయ్య తదితరులు ఉన్నారు.

ఎన్నికల నియమావళి అమలులో నిర్లక్ష్యం

కొల్లూరు: ఎన్నికల నియమావళి అమలులో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చి 16 రోజులు గడుస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం తగు శ్రద్ధ చూపకపోవడం విమర్శలకు తావిస్తోంది. అధికార వైఎస్సార్ సీపీ ఫ్లెక్సీలు, శిలాఫలకాలు కనిపించకుండా చేయడంపై చూపుతున్న శ్రద్ధ ప్రతిపక్ష పార్టీల విషయంలో చూపకపోవడం చర్చలకు దారితీస్తోంది. మండలంలోని చిలుమూరు శివారు కొత్త చిలుమూరులో ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న జెండా దిమ్మకు జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ చిత్రపటం కొట్టొచ్చినట్లు కానవస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం తమకు పట్టనట్లు వ్యవహరిస్తుండటం శోచనీయం. ఎన్నికల నియవాళి



కొత్త చిలుమూరులో జెండా దిమ్మకు అతికించి ఉన్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చిత్రం

అమలులో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విషయంలో తూచ్ అన్నట్లు వ్యవహరించడంపై వైఎస్సార్ సీపీ శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సీటీఎస్ వార్డులో రూ. 60 లక్షలతో వర్క్‌స్టేషన్

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి కార్డియో థొరాసిక్ సర్జరీ (సీటీఎస్) వార్డు ఆపరేషన్ థియేటర్‌లో ఆధునాతమైన ఎల్ఈడీ లైట్లు, వర్క్ స్టేషన్ రూ. 60 లక్షలతో ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ చెప్పారు. సోమవారం సీటీఎస్ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లను ఆయన ప్రారంభించారు. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో రెండు ఆపరేషన్ థియేటర్లలో వెలుతురూ సరిగా లేకపోవడంతో వైద్యులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. వైద్యుల అవసరాలను గుర్తించి వెంటనే విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనివల్ల శస్త్ర చికిత్సలు చేయడం చాలా తేలికగా ఉండటమే కాకుండా వైద్యులకు ఎలాంటి అలసట లేకుండా ఉంటుందన్నారు. ఆపరేటషన్ థియేటర్‌లో వీడియో మానిటరింగ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. దీని ద్వారా వైద్య విద్యార్థులు వృత్తి మెలకువలు నేర్చుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిలో కూడా లేనివిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతమైన లైట్లు ఏర్పాటు చేశామన్నారు. బైపాస్ హార్ట్ సర్జరీలు సులువుగా చేసేందుకు



వర్క్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ కిరణ్ కుమార్, పక్కన పలువురు వైద్యులు

వీలు కలుగుతుందని తెలిపారు. రెండు ఆపరేషన్ థియేటర్ అందుబాటులో ఉండటం వల్ల ప్రతిరోజూ రెండు ఆపరేషన్‌లు చేసే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. త్వరలో రెండవ ఆపరేషన్ గదిలో ఫ్లోరింగ్, రూ. 20 లక్షల విలువైన ఆధునిక లైట్లు ఏర్పాటు చేస్తామని, రూ. 80 లక్షల విలువైన టి.ఇ.ఇ స్కాన్ ప్రోబ్ కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. సీటీఎస్ వైద్యులు కుప్ప స్వామి, రామరాజు, పోలయ్య, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్, డెప్యూటీ కలెక్టర్ సుధా రాణి, ఏడీ నాగేశ్వర రావు, నర్సింగ్ సూపరింటెండెంట్లు ఆషా సజని పాల్గొన్నారు.

చిరుధాన్యాల ఆహారంతో రుచి, ఆరోగ్యం

గుంటూరు రూరల్: చిరు ధాన్యాలతో తయారు చేసిన వంటకాలతో రుచి, ఆరోగ్యం కలుగుతుందని చిరు ధాన్యాల వంటకాల నిపుణులు హైమా కిరణ్ తెలిపారు. సోమవారం వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోని రైతు నేస్తం ఫౌండేషన్‌లో చిరుధాన్యాలతో వంటకాల తయారీపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రస్తుత ప్రపంచంలో వివిధ రకాల కారణాల వల్ల సాంప్రదాయ ఆహారం చిరుధాన్యాలను పక్కనబెట్టి వరి, గోధుమలు వాటి స్థానం వచ్చి చేరాయన్నారు. చిరుధాన్యాలతో పోల్చుకుంటే వరి, గోధుమల్లో పోషకాలు తక్కువగా ఉంటాయన్నారు. ఆరోగ్యంగా జీవించడానికి అవసరమైన పోషకాలు చిరుధాన్యాల్లోనే సమపాళ్లలో ఉంటాయని తెలిపారు. చిరుధాన్యాలతో ఇంట్లోనే తయారు చేయగలిగే వంటకాలు మిల్లెట్ కొబ్బరి అన్నం, మిల్లెట్ బిర్యాని, పులిహోర



చిరుధాన్యాలతో వంటల తయారీని వివరిస్తున్న హైమాకిరణ్

మసాలా, మిల్లెట్ పులిహోర, మిల్లెట్ పొంగల్, మిల్లెట్ ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ, మిల్లెట్ దోశ, మిల్లెట్ సూప్ లాంటి వంటకాలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో అనురాధ, చిరుధాన్యాల నిపుణులు మిల్లెట్ రాంబాబు, రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెడ్‌ప్లస్‌లో ఉద్యోగాలకు 16 మంది ఎంపిక

గుంటూరు ఎడ్యుకేషన్: గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లో ఇటీవల మెడ్ ప్లస్ ఫార్మసీ మార్ట్ నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో కళాశాలకు చెందిన 16మంది విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకరరావు తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన విద్యార్థినుల అభినందన కార్యక్రమంలో ప్రభాకరరావు మాట్లాడుతూ ఔషధ రంగంలో వృత్తి నైపుణ్యం సాధించడం ద్వారా విద్యార్థినులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యలో చూపిన ప్రతిభతో పాటు విద్యార్థినుల్లోని నైపుణ్యాల ఆధారంగా మెడ్‌ప్లస్ ప్రతినిధులు తమ సంస్థలో ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు వివరించారు. జీవితంలో త్వరగా స్థిరపడేందుకు పాలిటెక్నిక్



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపాల్ ప్రభాకరరావు, అధ్యాపకులు

కోర్సులు దోహదం చేస్తాయని, ఇంటర్మీడియెట్ ఎంపీసీ, బైపీసీ, దూరవిద్య ఇంటర్ చదివిన విద్యార్థినులు పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరవచ్చునని తెలిపారు. గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లో విద్యార్థినులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామలు



రాజీనామా లేఖలను కార్యదర్శి షణ్ముఖరావుకు అందజేస్తున్న పెదగొల్లపాలెం వలంటీర్లు

కర్లపాలెం: కర్లపాలెం మండల పరిధిలోని పెదగొల్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేయటం మండలంలో చర్చనీయాంశమైంది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో మనస్తాపానికి గురై పెదగొల్లపాలెం పంచాయతీలో 18 మంది వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. రాజీనామా లేఖలను గ్రామ పంచాయతీ కార్యదర్శి షణ్ముఖరావుకు సోమవారం అందజేశారు. కార్యదర్శి ద్వారా వలంటీర్ల రాజీనామా లేఖలను అందుకున్న ఎంపీడీవో నేతాజీ వారి రాజీనామాలను ఆమోదించినట్లు తెలిపారు.